www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 16 మార్చి 2023 5
పశ్చిమ గోదావరి



పురుగుమందుల వాడకం తగ్గించాలి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - పెంటపాడు

సాగులో ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలని కలెక్టర్ పి.ప్రశాంతి రైతులకు సూచించారు. మండలంలోని ఆకుతీగపాడులో ఆమె బుధవారం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వైఎస్ఆర్ క్లస్టర్ పొలంబడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి సాగులో కౌలు రైతులు కీలకంగా ఉన్నారన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. రైతు వీరభద్ర సత్యనారాయణ మాట్లాడుతూ సార్వా ధాన్యం ఇంట్లో ఆహారపు అవసరాలకు వినియోగిస్తామని, దాళ్వా ధాన్యం విక్రయించేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జెసి సూర్యతేజ, గ్రామ సర్పంచి డి.వెంకటేశ్వరరావు, ఉపసర్పంచి వెంకట్రావు, నాయకులు సత్యనారాయణ, కె.ప్రసాద్, రమేష్, వ్యవసాయాధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంఎల్‌సి కౌంటింగ్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం కానుంది. ఏలూరు ఎంపిడిఒ కార్యాలయంలో కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం ఏడు గంటలకు ఎన్నికల పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్ తెరిచి అనంతరం లెక్కింపు ప్రక్రియను ప్రారంభిస్తారు. మొత్తం ఐదు టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొదట కౌంటింగ్ టేబుళ్ల వద్ద, తదుపరి రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద లెక్కింపు ప్రక్రియ జరుగనుంది. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మొత్తం 1,105 ఓటర్లుకుగాను ఈ నెల 13న జరిగిన పోలింగ్‌లో 1,088 ఓట్లు పోలయ్యాయి. ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రాధాన్యతా ఓటు ఆధారంగా సాగనుంది. మొదటి ప్రాధాన్యత ఓట్లను ముందుగా పక్కన పెడతారు. తర్వాత రెండో ప్రాధాన్యత ఓటు, తర్వాత మూడో ప్రాధాన్యత ఇలా వేరు వేరు చేసి కట్టలు కట్టి ఓట్ల లెక్కింపు సాగిస్తారు. పోలైన ఓట్లలో 50 శాతం అంటే 545 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు 50 శాతం దాటకపోతే రెండో ప్రాధాన్యత ఓటును లెక్కించి గెలుపును ప్రకటిస్తారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో మొత్తం ఓట్లు 1,105కుగాను దాదాపు 920 మంది వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులే ఉన్నారు. 185 మంది టిడిపి, జనసేన, స్వతంత్రులు ఉన్నారు. మొత్తం ఓట్లలో 17 ఓట్లు పోలు కాలేదు. దీనిలో బుట్టాయగూడెం, వేలేరుపాడులోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీకి చెందిన నలుగురు స్థానిక ప్రజాప్రతినిధులు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. మిగిలిన 13 మంది వైసిపికి చెందిన వారే ఎక్కువ ఉన్నారు. పోలైన ఓట్ల ప్రకారం చూస్తే వైసిపి అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ సునాయాసంగా గెలిచే పరిస్థితి ఉంది. గెలుపుపోటములు సంగతి పక్కన పెడితే క్రాస్ ఓటింగ్‌పై మాత్రం వైసిపిలో తీవ్రమైన చర్చ నడుస్తోంది.



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి అరుణ్‌బాబు

సొంత ప్రజాప్రతినిధులకే డబ్బు పంపిణీ దేనికి సంకేతం!

జిల్లాలోని స్థానిక సంస్థలకు చెందిన రెండు ఎంఎల్‌సి స్థానాలు వైసిపికి ఏకగ్రీవంగా దక్కాల్సి. అయితే టిడిపికి చెందిన నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దిగారు. వీరిలో వీరవల్లి చంద్రశేఖర్‌కు టిడిపి అధికారికంగా మద్దతు ప్రకటించడంతో ప్రధాన పోటీదారుగా నిలిచారు. సర్పంచుల ఛాంబర్ సైతం టిడిపి మద్దతు పలికిన చంద్రశేఖర్‌కు మద్దతు పలికింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు 185 మంది ఉన్నప్పటికీ టిడిపి మద్దతు పలికిన చంద్రశేఖర్‌కు మరో 150 నుంచి 200 మంది ఓట్లు వీరితే ప్రతిపక్షాలు బలపర్చిన అభ్యర్థి గెలిచే అవకాశం ఉంటుంది. ప్రభుత్వంపై వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులు సైతం తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. స్థానిక సంస్థలకు నిధులివ్వకపోవడం, కాంట్రాక్టులు చేసిన బిల్లులు ఇవ్వకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. దీంతో ఎంఎల్‌సి ఎన్నికలు ఉత్కంఠ రేపాయి. ఓటుకు నోటు ఇస్తేనే వైసిపి అభ్యర్థులకు ఓటు వేస్తామని ఆ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తేల్చిచెప్పినట్లు తెలిసింది. దీంతో వైసిపి నాయకుల్లో భయం పట్టుకుంది. బలం ఉండి ఓడిపోతే రాజకీయంగా ఎదురుదెబ్బ తప్పదని ఆందోళన గుర్తైన పరిస్థితి ఏర్పడింది. ఓటమి భయంతో సొంత వైసిపి ప్రజాప్రతినిధులకే ఓటుకు రూ.20 వేలు చొప్పున పంపిణీ చేయాల్సి వచ్చింది. సొంత పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకే డబ్బు పంపిణీ చేయడం దేనికి సంకేతమనే చర్చ నడుస్తోంది. ప్రతిపక్ష, స్వతంత్ర స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా పలుచోట్ల అధికార పార్టీ డబ్బు ఇచ్చిన పరిస్థితి ఉంది. అయినప్పటికీ వైసిపి నాయకుల్లో క్రాస్ ఓటింగ్ టెన్షన్ మాత్రం వీడలేదు. మొదటి ప్రాధాన్యతా ఓటు వైసిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటు టిడిపి బలపరిచిన అభ్యర్థికి వేసే పరిస్థితి ఏమైనా ఉంటే భయం వెంటాడుతోంది. వైసిపి అభ్యర్థుల గెలుపుపై ఎటువంటి అనుమానాలు లేకపోయినప్పటికీ ఓట్ల చీలికపై ఆందోళన మాత్రం వైసిపిని వెంటాడుతోంది.

- ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం
- ఐదు టేబుళ్లు ఏర్పాటు : లెక్కించాల్సిన ఓట్లు 1,088
- బరిలో ఆరుగురు అభ్యర్థులు
- మధ్యాహ్నానికి లెక్కింపు పూర్తయ్యే అవకాశం
- స్వపక్ష ప్రజాప్రతినిధులకే డబ్బు పంపిణీపై సర్వత్రా చర్చ
- ఓట్ల చీలికపై లోలోన వీడని టెన్షన్

ఏర్పాట్లన్నీ పూర్తి..

పి.అరుణ్‌బాబు, రిటర్నింగ్ అధికారి

స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేశాం. ఉదయం 7 గంటలకు ఎన్నికల పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్ తెరిచి 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తాం. లెక్కింపు ప్రక్రియపై ఎన్నికల సంఘం నిబంధనలపై ఇప్పటికే సిబ్బందికి రెండుసార్లు శిక్షణ ఇచ్చాం. కౌంటింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది.



దుంపగడపలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట ఎంవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలు ప్రతిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కె.సోని తెలిపారు. జనరల్ 67 మంది విద్యార్థులు గాను 64 మంది హాజరు కాగా మరో ముగ్గురు విద్యార్థులు గైరహాజరైనట్లు తెలిపారు. అలాగే 37 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 36 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం 104 మంది విద్యార్థులకు గాను 100 మంది హాజరయ్యారని, నలుగురు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ కిట్లు, తాగునీరు, మరుగుదొడ్లు ఉండేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పాలకొల్లులో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి జెసి సూర్యతేజ

ఆకివీడు : ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రారంభమయ్యాయి. విద్యావికాస్, కార్తికేయ, దుంపగడప ఆంధ్రకేసరి ప్రకాశం శతజయంతి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. విద్యా వికాస్‌లో 261 మంది విద్యార్థులకు గాను 14 మంది గైర్హాజరుకాగా, 247 మంది హాజరయ్యారు. కార్తికేయలో 179 మందికి కేటాయించగా ఎనిమిది మంది గైర్హాజరయ్యారు. 171 మంది పరీక్ష రాశారు. దుంపగడప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 219 మంది హాజరయ్యారు, 13 మంది గైర్హాజరయ్యారు.

ఉండి : యండగండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షకు మొదటిరోజు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ ఉండా దుర్గారావు తెలిపారు. యండగండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 201 మంది విద్యార్థులకు గాను 196 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు.

పాలకొల్లు : పట్టణంలోని 7 కేంద్రాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తోపాటు పోలీసులను ఏర్పాటు చేశారు. అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. దాదాపు 200 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షలు రాశారు.

పట్టణంలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ పరిశీలించారు. ఆయన వెంట పట్టణ సిఐ డి.రాంబాబు, ఇన్‌ఛార్జి తహశీల్దార్, కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలో వివిధ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్ మొదటి రోజు పరీక్ష బుధవారం ప్రారంభమైంది. ఎస్‌వికెపి పివి జూనియర్ కళాశాలలో 626 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 24 మంది గైర్హాజరయ్యారు. మహిళా కళాశాల 179 విద్యార్థులు హాజరయ్యారు. విశ్వతేజ జూనియర్ కళాశాలలో 235 మంది హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆయా పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ సూర్య తేజ పరిశీలించారు.

సమస్యలు పరిష్కరించాలని విఒఎల నిరసన

ప్రజాశక్తి - ఆచంట

విఒఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని కోరుతూ డ్వాక్రా యానిమేటర్లు బుధవారం స్థానిక నటరాజ్ వీధిలోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనకు సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఒఎల ఉపాధిని దెబ్బతీసేలా ఉన్న కాల పరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఒఎల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టపర్తి నాగమణి, నిమ్మన వెంకటతాయారు, సిహెచ్.వరలక్ష్మి, బివిఎల్.కుమారి, ఎస్.బేబీరాణి, ఎ.కనకమహాలక్ష్మి, బికె.కుమారి, కె.ఝాన్సీ, సిహెచ్.బేబీ స్వప్న, జి.లక్ష్మికుమారి, పివి.సురేఖ, ఎంవి.లక్ష్మి పాల్గొన్నారు.



తణుకు రూరల్: ఎపిఎం రామకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న విఒఎలు

తణుకురూరల్: విఒఎల తొలగింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విఒఎల సంఘం జిల్లా కార్యదర్శి అడ్డగర్ల అజయకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగు విఒఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక డ్వాక్రా వెలుగు మండల కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి, అనంతరం ఎపిఎం రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజయకుమారి మాట్లాడుతూ వెలుగు విఒఎలు 25 సంవత్సరాల నుండి పని చేస్తున్నారన్నారు. ఇప్పుడు వారిని ఉద్యోగాల నుండి తొలగించి, వాలంటీర్లకు బాధ్యత అప్పగిస్తామనడం అన్యాయమన్నారు. ఎన్నికల ముందు మాత్రం హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, రూ.10వేలు వేతనం ఇస్తామని చెప్పిన సిఎం జగన్ ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కాలపరిమితి సర్క్యూలర్ రద్దు చేసి, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విఒఎల తొలగింపు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, సుబ్బలక్ష్మి, రమాదేవి, భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

కొత్త పిఆర్‌సి వేయాలి

కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

నూతన పిఆర్‌సి ని వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు చేపట్టిన నిరసన ఏడో రోజు బుధవారం కూడా కొనసాగింది. కలెక్టరేట్లో వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినదించారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సచివాలయాల్లో ఉద్యోగులకు లక్ష్యాలను తొలగించి పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో ఆందోళన సాగిస్తామని స్పష్టం చేశారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ఆర్‌డిఒ దాసి రాజు

ప్రజాశక్తి - భీమవరం

వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించి వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు అన్నారు. బుధవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి దాసి రాజు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల సమాచారం, అవగాహన ప్రతి వినియోగదారునికీ కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. వినియోగదారుల ఇబ్బందులను, అవసరాలను ఫోరంలలో విన్పించడం చాలా అవసరమన్నారు. వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య రూపొందించిన అంతర్జాతీయ వినియోగదారుల కరపత్రాలను ఆర్‌డిఒ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఎన్.సరోజ, జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, తూనికలు, కొలతలు శాఖ సహాయ కమిషనర్ వివి.నాగరాజారావు, జిల్లా వినియోగ దారుల సంఘం అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఆంజనేయులు

కొనసాగిన మోటార్ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - వీరవాసరం

రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నరసింహమూర్తి, సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు విమర్శించారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలంటూ మండలవ్యాప్తంగా చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర రెండో రోజు బుధవారం కొనసాగింది. ఉత్తరపాలెంలో రెండో రోజు యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చే ముందు చేసిన వాగ్దానాల్లో ఏఒక్కటీ నెరవేర్చపోగా దేశంలోన్ని అన్ని తరగతుల ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా సౌకార్యాలు కుదించి దేశభక్తి జపం ముసుగులో కేంద్ర ప్రభుత్వం మోసగిస్తుందన్నారు. మద్దతు ధర చట్టం చేయడానికి ఎవరు అడ్డు చెబుతున్నారో.. ఎందుకు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ దీనిని దేశభక్తి అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏప్రిల్ ఐదున చలో ఢిల్లీ కార్యక్రమంలో ఈ సమస్యలపై కేంద్రాన్ని నిలదీస్తామన్నారు. యాత్ర ఉత్తరపాలెం నుండి కొణితివాడ, రాయకుదురు, తోకలపూడి, నవుడూరు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి రామారావు, కేతా జ్యోతిబసు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, గొట్టుముక్కల శ్యాంబాబు, మల్లెల సత్యనారాయణ, కిలాడి సత్యనారాయణ, రాము, అయినంపూడి బాబురావు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

నరసాపురం : పేదల ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం కనీసం ఆరు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు చేసుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షలు లక్షలు సరిపోక అధిక వడ్డీలకు అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నత్తడకన సాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా సామాన్యుడి గృహ నిర్మాణానికి అందించే సాయంతో ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలు పల్లపు ప్రాంతాలుగా ఉన్నా వాటిని ఇంకా పూడ్చలేదని, మౌలిక సదుపాయాలు కల్పించలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన టిక్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు పాల్గొన్నారు.

పంట పొలాలకు సక్రమంగా నీరందించాలి

ప్రజాశక్తి - భీమవరం

రబీ సాగుకు నీటిఎద్దడి లేకుండా పొలాలకు సక్రమంగా సాగునీరందించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పంట పొలాలకు ఇప్పటి వరకు నాలుగు తడులు ఇచ్చారని, ఐదో తడికి నీటి సరఫరా సాగుతుందని తెలిపారు. పొలాలకు నీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటితో చేపలు, రొయ్యలు పెంచుతున్న ప్రాంతాల్లో అధికారులు ఎక్కువ దృష్టి పెట్టి మోటార్ల ద్వారా నీటిని మళ్లించకుండా కట్టడి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 70 ఆయిల్ ఎలక్ట్రికల్ ఇంజిన్లను సీజ్ చేశారన్నారు. అవసరమైన చోట్ల క్రాస్ బండ్స్ పనులు జరుగు తున్నాయని, కాలువల్లో కర్రనాచు తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక్క ఎకరాకూ నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ భూములకు డ్రెయినేజీ లేని గ్రామాలను గుర్తించి వాటి వివరాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖాధికారి పి.నాగార్జునరావు, ఇఇలు, డిఇలు, పాల్గొన్నారు.

ప్రతిరోజూ 1500 మంది ఉపాధి కూలీలకు పని చూపాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింది ప్రతి మండలంలో రోజుకి 12 వందల నుండి 15 వందల వరకు కూలీలకు పని కల్పించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎన్ఆర్ఇజిఎస్ పనులపై డ్వామా అధికారులతో ఆమె సమీక్షించారు. కూలీలందరికీ ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అమృత్ సరోవర్ ట్యాంకుల పనులు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో 80 ట్యాంకులకుగాను 33 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయని, నాలుగు చెరువుల పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చెరువుల పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. పనిచేసిన కూలీలందరికీ చట్టప్రకారం మూడు రోజుల్లోగా కూలి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద అన్ని అంశాల్లో జిల్లా వెనుకబడి ఉందని, వచ్చే వారం నాటికి ప్రగతి సాధించకపోతే సంబంధిత ఎపీడీలను సరెండర్ చేస్తానని హెచ్చరించారు. ఏ గ్రామ పంచాయతీలో పనులు ప్రారంభించరో ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను విధుల నుండి తొలగించి కొత్తవారిని నియమిస్తామన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎస్‌టివి.రాజేశ్వరరావు, ఎపీడీలు వీరాస్వామి వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

మెడికల్ రిప్స్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

18, 19 తేదీల్లో భీమవరంలో

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎపిఎంఎస్ఆర్‌యు) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 18, 19 తేదీల్లో భీమవరం టౌన్ హాలులో జరుగుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.దక్షిణామూర్తి తెలిపారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తొలుత సమావేశాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం దక్షిణామూర్తి మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్ సంఘం మెడికల్ రిప్‌ల ఉద్యోగ భద్రత కోసమే కాకుండా వైద్యఆరోగ్య రంగంలో సమస్యలపై గత 55 సంవత్సరాలుగా పోరాడుతూ పలు సమస్యల పరిష్కారంలో విజయం సాధించిందన్నారు. భీమవరంలో జరగబోయే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ప్రజలకు ఉపయోగపడే వైద్యఆరోగ్య రంగం ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలనే డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ రూపొందించబోతున్నామని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వరంగ ఫార్మా కంపెనీలను పునరుద్ధరించాలని, మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి ఎత్తివేయాలని, జాతీయ జిడిపిలో కనీసం ఐదు శాతం నిధులను కేటాయించి వైద్య సదుపాయాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని, నిత్యావసర, అత్యవసర మందుల ధరలను తగ్గించాలని, నకిలీ నాసిరకం మందులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒకపక్క ఫార్మా కంపెనీలు అనైతిక వ్యాపారానికి పాల్పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ యాజమాన్యాలపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. మందుల మార్కెటింగ్‌కు సంబంధించి ఏకరీతి ప్రవర్తన నియమావళి అమల్లోకి తీసుకువచ్చి అనైతిక వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.శిరీష్‌కుమార్ మాట్లాడుతూ భీమవరంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ శాఖల నుండి 200 మందికిపైగా ప్రతినిధులు పాల్గొనబోతున్నారని తెలిపారు. సమావేశాలకు స్థానిక భీమవరం హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ జి.గోపాలరాజు, వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పిఆర్‌కె.వర్మ, ఐఎంఎ భీమవరం వైద్యులంతా సహకరిస్తున్నారని ఎపిఎంఎస్ఆర్‌యు భీమవరం శాఖ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో భీమవరం శాఖ కార్యదర్శి కెఎం.సూర్యచంద్రరాజు, కోశాధికారి జి.నాగేంద్రకుమార్, కార్యవర్గ సభ్యుడు జె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంట్ యూనియన్ నాయకులు

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచండి

డిఎంహెచ్ఒ మహేశ్వరరావు

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచే విధంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశాలతో సమీక్షించారు. కొణితివాడ హైస్కూల్ సందర్శించి విద్యార్థుల్లో రక్తహీనత, ఐరెన్ ట్యాబ్లెట్ల పంపిణీని పరిశీలించారు. ఆయన వెంట పిహెచ్‌సి వైద్యుడు క్రాంతి కుమార్ ఉన్నారు.

పక్కా ప్రణాళికతో ముందుకు..

పది పరీక్షల సమయం దగ్గరపడుతోంది. ఏప్రిల్ మూడో తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రీ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. గతేడాది ఉత్తీర్ణత శాతం బాగా తగ్గింది. ఈ ఏడాది ఎలా ఉంటుందోనని తల్లిదండ్రులు, విద్యార్థులు కూడా ఆందోళన చెందుతున్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి..



కె.నిర్మలాదేవి, కాళ్ల హైస్కూల్ హెచ్ఎం, కాళ్ల మండలం

కాళ్ల హైస్కూల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 85 మంది విద్యార్థులు పదో తరగతి విద్యనభ్యసిస్తున్నారు. సిలబస్ సకాలంలో పూర్తి చేసి ప్రణాళిక ప్రకారం విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించాం. వారి సామర్థ్యానికి తగిన విధంగా, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి శిక్షణ ఇస్తున్నాం. గత సంవత్సరం మాదిరి కాకుండా ఈ సంవత్సరం పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలనే సంకల్పంతో ఉన్నాం. ప్రభుత్వం రూపొందించిన టైం టేబుల్ ప్రకారం ముఖ్యమైన సబ్జెక్టు విభాగాల్లో పున్ణశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నాం. ఫలితాల్లో 10 గ్రేడు పాయింట్లు సాధించేందుకు తగిన తర్ఫీదు ఇస్తున్నాం. ఉదయం, సాయంత్ర వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. తల్లిదండ్రులు శ్రద్ధ చూపిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించొచ్చు.

మెరుగైన ఫలితాల కోసం కృషి..



వై.ప్రభాకర్ శాస్త్రి,
బిఆర్ఎంవి గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం, పాలకొల్లు

పాలకొల్లు వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దాత తటవర్తి సుధాకర్ సాయంతో యుటిఎఫ్ టెస్ట్ పేపర్లను గత డిసెంబర్లోనే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశాం. గత ఏడాది పట్టణంలో అత్యధికంగా 55 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సాధించగా, ఈ ఏడాది దీన్ని మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. ఒకరు ట్రిబుల్ ఐటిలో, ఒకరికి ఎపిజెఆర్‌సిలో సీటు దక్కింది. గత ఏడాది తమ విద్యార్థులు అత్యధికంగా 570 మార్కులు సాధించారు. ఈ ఏడాది విద్యార్థుల ప్రీ-పబ్లిక్ పరీక్ష పేపర్లను వారి తల్లిదండ్రులకు అందించి మరిన్ని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నాం.

బాధితునికి వాకర్స్ క్లబ్ చేయూత

ప్రజాశక్తి - పాలకొల్లు

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మందులు కొనుగోలుకు ఇబ్బందులు పడుతున్న పాలకొల్లు 12వ వార్డుకు చెందిన దాసరి రంగప్రసాద్‌కు వాకర్స్ క్లబ్ తరఫున అధ్యక్షుడు తటవర్తి సుధాకర్‌రావు 7 వేల రూపాయల విలువైన మందులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీరసాహెబ్, వంగా నరసింహారావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్‌రావు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి - పెంటపాడు

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని పెంటపాడు సర్పంచి తాడేపల్లి సూర్యకళ తెలిపారు. పెంటపాడులో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. రోడ్లు, కచ్చా డ్రెయిన్లను ఎనిమిది రోజులుగా శుభ్రం చేయిస్తున్నామన్నారు. గ్రామంలో పరిశుభ్రమైన నీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ఈశ్వరరావు, ఉప సర్పంచి కొవ్వూరు ప్రసాద్‌రెడ్డి, నాయకులు నల్లమిల్లి అంజిరెడ్డి భాస్కర్ రెడ్డి, కర్రి వరహారెడ్డి, బర్ల జయ బాబు, రెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - ఆచంట

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి ప్రతి విద్యార్థికీ కార్పొరేట్ విద్యనందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆచంట ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలస్థాయి 5, 10 తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షలో విజేతలకు పూర్వ ఉపాధ్యాయులు బొప్పన సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె కేదినేని నీలిమ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొప్పన హేమలత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం మెయిన్ పాఠశాల ఆవరణలో మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని నాడు - నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎకెవి రామభద్రం, క్రాంతిబాబు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో చదవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి, దిగమర్తి సూర్యకుమారి, యుటిఎఫ్ జిల్లా నాయకులు శ్రీనుబాబు, శేతా వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి, కాశీ విశ్వనాథం, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై చిప్స్‌వేసి వదిలేశారు..!

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఇటీవల గరువు సమీపంలో ఒఎన్‌జిసి పనులు ప్రారంభించడంతో మామూడూరు రహదారిపై బేబీ చిప్స్ వదిలేశారని, అది ప్రమాదకరంగా మారాయని సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు అన్నారు. నత్తా రామేశ్వరం మెయిన్ రోడ్డు నుంచి మామూడూరు వెళ్లే రోడ్డు ఇటీవల గరువు సమీపంలో ఒఎన్‌జిసి పనులు ప్రారంభించిన సందర్భంగా రోడ్డు మార్గం వెడల్పు చేశారు. ఇందులో భాగంగానే బేబీ చిప్స్ వేసి వదిలేశారని తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
ఎంపిడిఒ ఆనంద్‌కుమార్

ప్రజాశక్తి - మొగల్తూరు

పాఠశాలల్లో ప్రవేశాలు పెంచే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ ఆర్‌సి.ఆనంద్‌కుమార్ సిబ్బందికి సూచించారు. బుధవారం మొగల్తూరులోని నంబర్ వన్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లను పరిశీలించారు. బై జ్యూస్ ద్వారా అందుతున్న పాఠ్యాంశాలు ఏ విధంగా అర్థమవుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇఒపిఆర్‌డి మేడిది నవీన్‌కిరణ్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

చేనేత కులంగా జిఒ ఇవ్వాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

చేనేత ఉపకులాలన్నీ కలిపి చేనేత కులంగా జిఒ ఇచ్చి అమలు చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డిబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వానపల్లి సీతాదేవి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు పిచ్చుక సోమరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కర్‌రావు బుధవారం విజయవాడలో రాష్ట్ర హెచ్‌డిసి (లేపాక్షి) ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) ఛైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి, బడిగించల చంద్రమౌళికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాలన్నీ పటిష్టంగా అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సొసైటీల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బాల వెంకట రమణ, రాష్ట్ర ఉప కార్యదర్శి ఉద్దంటి సురేష్ పాల్గొన్నారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న మామిడి పండ్లు

మార్చిలోనే మార్కెట్లోకి..
మొగల్తూరు మామిడి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఏప్రిల్ తరువాత వచ్చే మామిడి పండ్లు మార్చి మొదట్లోనే మార్కెట్లోకి వచ్చాయి. మొగల్తూరుకు చెందిన మామిడి పండ్లను పాలకొల్లు - నరసాపురం రోడ్డులో కొందరు అమ్ముతున్నారు. అయితే కొన్ని మామిడి చెట్లు జన్యుపరంగా ముందుగా గాని, ఆలస్యంగా గాని కాపుకొస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని చెట్లు ముందుగా కాపు కాయడంతో వాటిని ముగ్గపెట్టి పాలకొల్లు మార్కెట్లో అమ్ముతున్నారు. పరక సైజు బట్టి రూ.250 నుంచి రూ.450 వరకూ అమ్ముతున్నారు. అయితే రుచిపరంగా తియ్యగా ఉన్నట్లు కొనుగోలుదారులు చెబుతున్నారు.

పంచాయతీల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం
సర్పంచులు ఆందోళనకు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల గొంతు నొక్కే విధానాలు అవలంభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందాల్సిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13 వందల కోట్లు వేరే పథకాలకు మళ్లించి గ్రామ పంచాయతీలకు మొండి చెయ్యి చూపిందని పేర్కొన్నారు. దీనివల్ల గ్రామాల్లో చిన్నపాటి అభివృద్ధి పనులకూ నిధుల్లేక పంచాయతీ పాలకవర్గాలు విలవిల్లాడుతున్నాయని తెలిపారు. సొంత నిధులతో చేపట్టిన కొద్దిపాటి పనులకూ నిధులు విడుదల కాక ఏం చేయాలో తెలియని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. పైగా కరెంటు, ఇతర బకాయిలు చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేసి పంచాయతీలను ఆదుకోవాలని కోరారు. మైనర్ పంచాయతీల కరెంటు బిల్లులు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సర్పంచులు చేస్తున్న ఆందోళనలకు సిపిఎం సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలియజేస్తుందని పేర్కొన్నారు.

మహనీయుడు కార్ల్ మార్క్స్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం



మాట్లాడుతున్న చింతకాయల బాబూరావు

మహనీయుడు కార్ల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి చీర్ల పుల్లారెడ్డి తెలిపారు. కార్ల్ మార్క్స్ వర్ధంతి సభ బుధవారం తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్‌షెడ్ వద్ద సత్తి కోదండరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి చీర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. కార్ల మార్క్స్ దేశంలోని కోట్లాది మంది కార్మికుల స్థితిగతుల గురించి వారి, జీవన విధానం గూర్చి అధ్యయనం చేశారని తెలిపారు. దేశంలో ఉన్న కార్మికుల స్థితిగతులు మారాలంటే కార్మిక రాజ్యం రావాలని తెలిపారు. ఆయన సిద్ధాంతం అధ్యయనం చేసిన అనేక దేశాలలో కార్మిక రాజ్యాలు ఏర్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి సాయి రెడ్డి, ఎస్‌విఎన్ రెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, తేతలి నాగిరెడ్డి, పులిగోరు భాస్కర్‌రెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, కడప ఆంజనేయులు, ఆకుల నారాయణ, పుత్రయ్య, బుద్దాల నాని, గాది వెంకట్రావు, అడ్డగర్ల కృష్ణ పాల్గొన్నారు.

డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో క్లబ్ సర్వీస్ ఛైర్‌పర్సన్ లయన్ వేగేశ్న రామరాజు సౌజన్యంతో వేగేశ్న లక్ష్మీ నరసమ్మ జ్ఞాపకార్థం వశిష్ట లియో క్లబ్ డైరెక్టర్ బి.బాలశివ అధ్యక్షతన బుధవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లియో బాలశివ మాట్లాడుతూ డైమండ్స్ వశిష్ట లియో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, సహకారం అందిస్తున్న లయన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సర్వీస్ ఛైర్ పర్సన్ లయన్.వేగేశ్నరామరాజు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులకు ఏదో రూపాన తన సహకారం అందిస్తానని, పేదల ఆకలితీర్చడం పుణ్య కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్స్ లయన్స్ వశిష్ట లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మోడీవి ప్రజా వ్యతిరేక విధానాలు

ప్రజాశక్తి - నరసాపురం

అదానీ, అంబానీకి దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వ డబల్ ఇంజిన్‌ను రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కౌలురైతులు అనే నాలుగు ఇంజిన్లతో ఢీ కొట్టి దేశాన్ని కాపాడుకోవాలని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు అన్నారు. బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని, మోడీ విధానాలను వ్యతిరేకించాలని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి కవురు శ్రీనివాస్, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు పెచ్చెట్టి శ్రీనివాస్, కవురు ఏసు, యాండ్ర హనుమంతరావు, యేలూరి అంజిబాబు, మంచెం ఏడుకొండలు, తణుకుల భుజింగరావు, బందెల సావిత్రి, కవురు గంగారత్నం పాల్గొన్నారు.

శశి పాలిటెక్నిక్ విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం



బంగారు పతకంతో వంశీకృష్ణ

శశి పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎ.వంశీకృష్ణకు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన నాలుగో అఖిల భారత సౌత్ జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో హైజంప్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన విద్యార్థిని శశి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జి.సత్యనారాయణరావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పిజెవి.రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పిఎస్.శేఖర్ అభినందించారు.

పన్నులు నూరుశాతం వసూలు చేయాలి

ప్రజాశక్తి - మొగల్తూరు


పంచాయతీల్లో పన్నులు నూరు శాతం వసూలు చేయాలని ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్‌కుమార్ సిబ్బందికి సూచించారు. బుధవారం సాయంత్రం మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అమృత్ సరోవర్‌లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మేడిది నవీన్ కిరణ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న హెల్త్ సూపర్‌వైజర్ శంకర్

స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఆచంట



రికార్డులను పరిశీలిస్తున్న డివిజనల్ డెవలప్మెంట్ అధికారి అప్పారావు

స్పందనకు వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించి అర్జీదారులకు సంతృప్తికర సేవలందించాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కెఎన్ హెచ్.అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోని వల్లూరు పంచాయతీలో స్పందన అర్జీలపై రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపిడిఒ వి.జగన్నాథరావుతో కలిసి వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఒ అప్పారావు మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో 250 తక్కువ కాకుండా సర్వీస్ రిక్వెస్ట్‌లను నమోదు చేయాలని సూచించారు. ఎపి మీసేవ పోర్టల్‌లో వచ్చినటువంటి అమౌంట్‌ను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని కోరారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా గురించి గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జలుబు, దగ్గు, తీవ్రమైన జ్వరాలు ఉన్నందున ఫీవర్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు జివివి.సత్యనారాయణ, గోవర్ధన్ ఉన్నారు


ఫ్యామిలీ ఫిజీషియన్ వినియోగించుకోండి

ప్రజాశక్తి - పాలకోడేరు

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ఉచితంగా మందులు తీసుకొని రోగాలను నయం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ రంగం నాయుడు అన్నారు. మోగల్లులో బుధవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 104 సిబ్బంది సహాయంతో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రంగం నాయుడు గ్రామంలో రోగులను, గర్భిణులను, బాలింతలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ సత్యనారాయణ, హెచ్‌వి.అమ్మాజీ, హెల్త్ అసిస్టెంట్ బురాన్ ఖాన్ ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

క్షయపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆ వ్యాధిని త్వరితగతిన నయం చేసుకోవచ్చని హెల్త్ సూపర్‌వైజర్ శంకర్, ఎంఎల్‌హెచ్‌పి లలిత అన్నారు. గొరగనమూడి, విస్సాకోడేరు, పాలకోడేరు, పెన్నాడ గ్రామాల్లో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం పైబడి ఎడతెరిపిలేని దగ్గు వస్తున్నట్లయితే వెంటనే ఆరోగ్య సిబ్బంది ద్వారా ఉచితంగా కఫం టెస్ట్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్‌వి నాగమణి, ఎఎన్‌ఎంలు వేదకుమారి, భవాని, హేమ కుమారి పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న డిఇఒ

విద్యార్థుల నైపుణ్యానికి సైన్స్‌ఫేర్ దోహదం : డిఇఒ

ప్రజాశక్తి - కాళ్ల

సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యం వెలుగులోకి వస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. పెదఅమిరం గ్రామంలోని అభ్యాస్ గ్లోబల్ స్కూల్లో 'బ్రెయిన్ రెయిన్' సైన్స్ ఎగ్జిబిషన్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఇఒ వెంకటరమణ విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించి అభినందించారు. భావితరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో వారు మరింత ముందుకెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనితా సుహాసిని, ఏవో రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్భాషలాడిన వ్యక్తిపై..

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు

ఉండి: ఆక్వా చెరువు లీజు పూర్తయినా ఇంకా చెరువును యజమానికి అప్పగించడం లేదని అడగడానికి వెళ్లిన వారిపై దుర్భాషలాడిన సంఘటన చెరుకువాడ గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆకివీడు మండలం ఐ భీమవరం గ్రామానికి చెందిన కనుమూరి వెంకట సూర్యనారాయణ రాజుకు చెరుకువాడలో ఆక్వా చెరువులు ఉన్నాయి. వాటిని వెంప గ్రామానికి చెందిన కలిదిండి రామచంద్ర రాజుకు లీజుకు ఇచ్చారు. లీజు పూర్తయిన రామచంద్ర రాజు యజమానికి చెరువు అప్పగించలేదు. దీంతో మద్ద జాన్ మోషే అనే వ్యక్తి, సూర్యనారాయణ రాజు కుమార్తెలు రామచంద్ర రాజును చెరువు ఖాళీ చేసి తమకు అప్పగించాలని కోరారు. అయితే రామచంద్ర రాజు మరో ఐదుగురితో కలిసి తాను చెరువు ఖాళీ చేయనని, ఏం చేసుకుంటారో చేసుకోండని దుర్భాషలాడి అసభ్య పదజాలంతో దూషించారని మద్ద జాన్ మోషే పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశాడు. దీంతో రామచంద్ర రాజుపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఉండి ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎజిఎస్ మూర్తి తెలిపారు.

'దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలి'

ప్రజాశక్తి - ఉండి

దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎఐసిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మత్తే రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రత్నకుమారి కోరారు. ఈ మేరకు మత్తే రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలని కోరుతూ ఎఐసిఎఫ్ గత 26 సంవత్సరాల నుండి శాంతియుతంగా ఉద్యమిస్తోందని తెలిపారు. మతం మారినంత మాత్రాన దళితులు ఆర్థిక సామాజిక జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సూచనలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి హోదా కల్పించాలని కోరారు.

విద్యుదాఘాతంతో తాపీమేస్త్రీ మృతి

ప్రజాశక్తి - పాలకోడేరు

విద్యుదాఘాతంతో తాపీమేస్త్రీ మృతి చెందిన సంఘటన వి స్సాకోడేరు గ్రామంలోని ఫోర్ నెంబర్ పేటలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. విస్సాకోడేరు గ్రామానికి చెందిన పాలూరి అన్వేష్ ఫోర్ నెంబర్ పేటలో సొంతంగా ఇంటిలోనే తాపీ పని చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఇంటి లోపల ఉన్న వైర్లు తాపీపని చేస్తున్న మరో వ్యక్తికి తగిలి షాక్ గురయ్యాడు. ఇది గమనించిన అన్వేష్ అతనిని నెట్టగా ఓ వైపు పడిపోయాడు. అయితే ఆ విద్యుత్ వైర్లు పాలూరి అన్వేష్ (28) వదలకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య ధనలక్ష్మి గ్రామంలో వాలంటీర్‌గా పనిచేస్తోంది. వీరికి ముగ్గురు పిల్లలు. కొత్తగా కట్టుకుంటున్న ఇంటిలోనే ప్రమాదం జరగడంతో స్థానికులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామ సర్పంచి బొల్లా శ్రీనువాస్ పోలీసులకు వివరాలు అందించారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక షెడ్యూల్ విడుదల

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం న్యాయవాదుల బార్ అసోసియేషన్ 2023-2024 ఎన్నికల షెడ్యూల్ బుధవారం విడుదల చేశారు. ఎన్నికల కమిషనర్లుగా వైఆర్‌కె.పరమహంస, తోట వెంకట సత్యనారాయణ, పీతల సుధాకర్, గుత్తికొండ శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. ఈ నెల 15న నామినేషన్లు, 31న ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరిస్తున్న వైఆర్‌కె.పరమహంస తెలిపారు.

వినియోగదారుల హక్కులపై అవగాహనుండాలి

పాలకొల్లు: ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుని హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వీరవాసరం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎస్‌వి.రంగారావు విచ్చేసి మాట్లాడారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని విద్యార్థులను కోరారు. వినియోగదారుని హక్కులపై అవగాహన కల్పించే విధంగా కళాశాల విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన చేశ, విజేతలకు సర్టిఫికెట్స్, బహుమతులు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి శ్రీహరిబాబు, వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, విభాగాల అధిపతి టి.కృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఏర్పాటు

వీరవాసరం: మండలంలో పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఏర్పాటైంది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న కార్యదర్శుల సమావేశంలో బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి భూసారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షుడుగా దూసనపూడి కార్యదర్శి బి.శ్రీనివాస్, అధ్యక్షుడుగా కొణితివాడ కార్యదర్శి బి.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా నవుడూరు కార్యదర్శి వసంతవాని ప్రసాద్, వడ్డిగూడెం కార్యదర్శి వైఎల్.ప్రశాంతి, కార్యదర్శిగా తోకలపూడి కార్యదర్శి జె.చిట్టిబాబు, సహాయ కార్యదర్శిగా నేలపోగుల కార్యదర్శి పి.మురళీ, ట్రెజరర్ డి. దుర్గ, కార్యవర్గ సభ్యులు కెఆర్.కృష్ణవేణి, కె.బాలకృష్ణను ఎన్నుకున్నారు.

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD
O.P. No.2757 of 2021

Between:
Smt. G. Swathi & others ... Claimants
AND
A. Suresh & others ...Respondents/ Respondents

NOTICE

To
A. Suresh,S/o. A. Subba Rao,
R/o. H.No.5-195/3, S.C. Colony,
Vadali, Penugonda, West Godavari
- 534 234
...(Respondent No.1)

Please take notice that the above named claimants have filed the case against you for grant of compensation on account of death of late G. Umapathi, in a motor vehicle accident.

That the above case is posted to **03-04-2023** at **10.30** a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided your absence, as per law.

(BY ORDER OF THE COURT)
T. VISHWARUPA CHARY
ADVOCATE
101, 1st Floor, Harikrishna Residency, H.No.11-10-1/A, Vijayapuri Colony, Road No.1, Kothapet, Hyderabad - 35,

In the Court of the Additional Senior Civil Judge, Eluru
E.P. No. 67/2020 in **O.S. No. 129/2014**

Between:
Rompicherla Maruthi Narasimham ...*Decree Holder*
Vs
Krovvidi Ramamohana Rao (died) & Others ...*Judgement Debtors*

SALE PUBLICATION

WHEREAS the DHR obtained mortgage decree against the JDRs above named and brought the below mentioned schedule mortgaged property i.e., hypotheca to sale in the above execution proceedings.

Whereas the Honourable Additional Senior Civil Judge, Eluru fixed the date i.e. **13-04-2023** for sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction.

TAKE NOTICE that the persons who intend to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the Honourable Court **on 13-04-2023 at 10.30 A.M.** onwards and participate in the auction.

SCHEDULE

Wooden rafters Daba Building site bearing D.No. 22B-3-8/1 and way site (comprising in two items) of a total extent of 125 Sq.yards situated in T.S. No. 1105 of 14th Block of Municipal E Ward, Eluru Municipal Corporation, Eluru, Eluru Sub-Registry.

1st Item: Daba Building site in an extent of 80-5-0 Sq.yards bounded by:
EAST: House and site of Sri. M.S.Ramachandra Rao. **SOUTH:** Way described in 2nd Item below. **WEST:** Property of Smt. Tetali Padmavathi. **NORTH:** Site belonging to Railways.

2nd Item: Way site of an extent of 44-5-0 Sq.yards.
EAST: Property of Sri M.S. Ramachandra Rao. **SOUTH:** Road. **WEST:** Property of Sri Susarla Suryanarayana. **NORTH:** 1st Item.

Within the said boundaries the property consisting in two items referred to above with all water, sanitary and electrical fittings.

DHR Value: Rs. 15,00,000/-
JDRs Value: Not quoted
Amin Test Value: Rs. 90,00,000/-
Market Value:
As per regn. Dept: Rs. 58,45,925/-

DEVULAPALLI SREERAM
D.KRISHNA SASTRY
Advocates, Eluru
Eluru
Dt.14-03-2023